RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జులై : 17 గురువారం సంపుటి : 29 సంచిక : 163



2లో

మార్కెటింగ్ కమిటీ కి నియామక పత్రాలు అందచేసిన ఎమ్మెల్యే కందుల

## కొడుకులే కాదు....

# కూతుర్లు కూడా....!!

### - ఆస్తి కోసం కన్న తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతున్న కూతుర్లు



అగ్ని న్యూస్,దోర్నాల (జులై 16):
ఇన్ని రోజులు ఆస్తి కోసం కొడుకులే కన్న తల్లిదండ్రులను ఇబ్బంది పెడుతుంటారని మనం వినే ఉంటాం కానీ మేమేం తక్కువ కాదు అని ఆ లిస్టులో కూతుర్లు కూడా చేరిపోయారు...! పది మాసాలు మోసి కని పెంచిన తల్లిదండ్రులకు ప్రస్తుతం ఉన్న పిల్లలు ఇస్తున్న బహుమతి ఏదైనా ఉంది అంటే అది వాళ్లను ఇబ్బందులకు గురి చేయడమే. ఇలాంటిసంఘటనలు చూసినపుడు రంగు కాగితానికి ఆత్మీయత అనురాగాలు బలి అయిపోతున్నాయనడంలో ఏ మాత్రం సందేహం లేదు.మానవత్వము మరిచి 2లో

# రప్ప రప్ప అనే వారికి... అభివృద్ధి సంక్షేమమే సమాధానం





- ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి
- తుమ్మలచెరువు విఆర్ఓ పై అగ్రహించిన ఎమ్మెల్యే

2లో

అగ్ని న్యూస్,తర్లుపాడు (జులై 16):
రప రప అనే వారికి అభివృద్ధి సంక్షేమమే సమాధానం అని ఎమ్మెల్యే కందులనారాయణ రెడ్డి తెలిపారు. బుధవారం మండలంలోని సూరేపల్లి, తుమ్మలచెరువు, చెన్నారెడ్డిపల్లి, తాడివారిపల్లి,నాగేళ్ళముడుపు గ్రామాలలో సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం నిర్వహించగా,ఈకార్యక్రమంలో మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టే నాటికి గత ప్రభుత్వ పాలకులు 9.5 లక్షల కోట్లు అప్పులు చేశారని,రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ ముఖ్యమంత్రి కొణిదెల పవన్కళ్యాణ్ సారథ్యంలో సుపరిపాలన సాగుతుందని అన్నారు. సూపర్ సిక్స్ అమలులో కూటమి ప్రభుత్వం చిత్త శుద్ధితో అమలు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం పెన్షన్ 3000 రూపాయలు చేయటానికి 4 సంవత్సరములు దశల వారిగా 250 రూపాయలు

## అన్నీ వర్గాల సంక్షేమమే

# కూటమి ప్రభుత్వ ధ్యేయం



### - సు పరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముత్తుముల

అగ్ని న్యూస్,రాచర్ల (జులై 16): రాష్ట్రం లోని అన్నీ వర్గాల సంక్షేమమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ధ్యేయమని గిద్దలూరు శాసన సభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రాచర్ల మండలంలోని జేపీ చెరువు, అనుముల పల్లె, గౌతవరం గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ఇంటింటికి తిరిగి ఏడాది పాలన లో కూటమి ప్రభుత్వం ప్రజలకు చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని వివరించి కరపత్రాలను పంపిణి చేశారు..ఇచ్చిన 2లో

## అక్రమంగా తరలిస్తున్న

# రేషన్ బియ్యం పట్టివేత



అగ్ని న్యూస్,దర్శి (జులై 16): పట్టణం లోని కురిచేడు రోడ్డులో మంగళవారం 706 రేషన్ బియ్యం బస్తాలను ఎన్ఫోర్స్మెంట్ అధికారులు పట్టుకున్నారు.పక్క సమాచారంతో ఓ మిల్లు లో అక్రమంగా నిలువ ఉంచిన 706 బస్తాలను అధికారులు 2లో

## మార్కెటింగ్ కమిటీ కి నియామక పత్రాలు అందచేసిన ఎమ్మెల్యే కందుల

మొదటి పేజి తరువాయి ...

అగ్ని న్యూస్,మార్కాపురం (జులై 16): మార్కాపురం అగ్రికల్చర్ మార్కెటింగ్ కమిటీ కి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి బుధవారం నియామక పత్రాలు అందజేశారు. చైర్మన్ గా మాలపాటి వెంకటరెడ్డి, వైస్ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర్లుకి మిగతా కార్యవర్గానికి నియామక పత్రాలు శాసనసభ్యులు వారి చేతుల మీదగా అందు కున్నారు. మార్కెటింగ్ కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల దంపతు లను సన్మానించారు.

## కొడుకులే కాదు.... కూతుర్లు కూడా....!!

మొదటి పేజి తరువాయి ...

రాక్షసత్వానికి తెగబడిన వైనం...? బ్రతికుండగానే పొలాన్ని రాసివ్వాలని తల్లిని పిల్ల లు నిత్యం ఇబ్బందులకు గురిచేస్తున్న ఘటన దోర్నాల మండలం కొత్తూరులో జరిగి ంది. ఉన్న కొద్ది పొలాన్ని ఉంచుకుంటానని చెప్పినా పిల్లలు వినకుండా ఇబ్బంది పె డుతున్నారని బాధితురాలు ఏర్వ చిన్నమ్మి వాపోయారు. పొలంలో పత్తి సాగుచేస్తే క క్షతో మొదటి, రెండవ కుమార్తెలు అల్లుళ్ల తో కలిసి 3 నెలల పంటను రాత్రికి రాత్రే పీకేశారని తనకు న్యాయం చేయాలని ఆమె అధికారులను వేడుకుంది.

## వంట వార్పు తో మున్సిపల్ కార్మికుల నిరసన



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై16): పురపాలక సంఘం వద్ద గత నాలుగు రోజులు గా మునిసిపల్ కార్మికులు తమకు వేతనాలను పెంచాలని నిరసన చేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం నాలుగో రోజు సమ్మెలో భాగంగా సమ్మె శిబిరం వద్ద వం టావార్పు కార్యక్రమం కార్యక్రమంతో కార్మికులు నిరసన తెలియజేయడం జరిగిం ది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకే రఫీ మాట్లాడుతూ జీవో నెంబ ర్ 36 ప్రకారం వేతనాలు చెల్లించాలని కార్మికుల అందరికీ ప్రభుత్వ సంక్షేమ పథ కాలు అందించాలని,స్కిల్డ్ వేతనాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. నాలుగు రోజులుగా కార్మికుల సమ్మె చేస్తున్న ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుంద ని, కార్మిక ప్రభుత్వమని చెప్పుకునే ప్రభుత్వం ఆచరణలో కార్మికులకు మొండి చేయి చూపిస్తున్నదని ప్రభుత్వం కార్మికుల పట్ల మొండి వైఖరిని నిరసిస్తూ రేపు డిఎంఏ కార్యాలయం వద్ద జరుగు నిరసనలో కార్మిక వర్గం పాల్గొనాలని పిలుపునివ్వడం జ రిగింది.నాలుగు రోజులుగా మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు చేస్తున్న సమ్మెకు కే వీపీఎస్ ప్రకాశం జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేసిందని అన్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవ్వాజి రాజు మాట్లాడుతూ నాలుగు రోజు లుగా మున్సిపల్ కార్మికులు సమ్మె చేస్తుంటే ప్రభుత్వం కార్మికుల పట్ల మొండి వైఖ రి విడనాడాలని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మున్సిపల్ కార్మికులు ఎస్సీ ఎస్టీ బీసీ చెందిన కార్మికులు వారిపట్ల ప్రభుత్వ చిన్నచూపు తగదని, 7 సంవత్సరా లుగా జీతాలు పెంచకపోవడం ప్రభుత్వాలు వారి పట్ల వివక్ష చూపిస్తుందని ఆయన అన్నారు. వారితో ప్రభుత్వం వెంటనే చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని లే కుంటే సమ్మెలో మేము కూడా ప్రత్యక్షంగా పాల్గొంటామని ప్రభుత్వాన్ని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పి.రూబెన్,మున్సిపల్ యూనియ న్ అధ్యక్షులు కే సుబ్బారాయుడుకెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు జవాజి రాజు, మున్సిప ల్ యూనియన్ సెక్రటరీ గొట్టం హరికృష్ణ, ధనంకుల చెన్నారాయుడు, అల్లూరయ్య, బికనకయ్య, సాయిరెడ్డి, రమణ, సలాం ఖాన్ , కనకయ్య, కేశవ, నాసరయ్య, కెవిపి ఎస్ పట్టణనాయకులు కొండేటి నగేష్ తదితర కార్మికులు నాయకులు పాల్గొనడం జరిగింది.

# రప్ప రప్ప అనే వారికి... అభివృద్ధి సంక్షేమమే సమాధానం

మొదటి పేజి తరువాయి ...

చొప్పున పెంచుకుంటూ వచ్చారని కానీ కూటమి ప్రభుత్వం 4000 రూపాయలు పెన్షన్ 6000 వికలాంగుల పెన్షన్ గెలిచిన మొదటి నెలలోనే గత రెండు నెలల పెన్షన్ కూడా ఇంటివద్ద కు నేరుగా అందించటం జరిగిందని అన్నారు. అమ్మఒడి గత ప్రభుత్వం ఒక్కొక్కరికి అందజేస్తే కూటమి ప్రభుత్వం కుటుంబం లో ఎంతమంది ఉంటే అంత మందికి ఒక్కొక్కరికి 13000 రూపాయల చొప్పున అందించారని అన్నారు. ప్రభుత్వం అందించే విద్యార్థులకు విద్యా కిట్లు నా యకుల ఫోటోలు లేకుండా పబ్లిసిటీ లేకుండా ఒక విద్యావేత్త డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ ఫోటో తో అందించిన ఘన త ఖ్యాతి కూటమి ప్రభుత్వానిది అని అన్నారు. వెలుగొండ ప్రాజెక్ట్ పూర్తి కాకుండానే జాతికి అంకితం చేశారు, గత ప్రభుత్వం కానీ ఇంకా 4 వేల కోట్ల మేర నిధులు అవసరమని 550 కోట్లు మంజూరు చేయించుకొని వచ్చానని అన్నా రు. మార్కాపురం జిల్లా కూడా జరుగుతుంది అని అన్నారు. 9 లక్షల కోట్ల అప్పు చేసిన గత ప్రభుత్వం సంక్షేమానికి 2 లక్షల కోట్లు ఖర్చు చేస్తే మిగతా 7 లక్షల కోట్లు ఏమైనాయి అని ఏద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం గ్రామాల్లో సీసీ రోడ్లు 87 కిలోమీటర్ల మేర నియోజకవర్గంలో వేశామని అన్నారుగత ప్రభుత్వంలో రోడ్లు ఎలా ఉన్నాయో ఒక్క రోడ్లు వేసిన దాఖలాలు లేవని కూటమి ప్రభుత్వం వచ్చిన సంవత్సరం లోనే ఎన్నో గ్రామాలకు తారు రోడ్లు వేస్తామని అన్నా రు. మార్కాపురం నియోజకవర్గం లో 1260 కోట్ల తో జలజీవన్ మిషన్ ద్వారా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొణిదెల పవ న్ కళ్యాణ్ ప్రారంభం చేసారని నియోజకవర్గ ప్రజలు నీటి కోసం ఇబ్బంది గ్రహించిత్రాగు నీరు అందించేందుకు కూ టమి ప్రభుత్వం జేజేఏం ను మన ప్రాంతానికి కేటాయించారని అన్నారు.ఆగస్టులో ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం అవుతుందని, అన్నదాతసుఖీభవ కూడా త్వరలో రైతుల ఖాతాలలో జమ అవుతుంది అని అన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నో పరిశ్రమలు తీసుకొచ్చి 8 లక్షల యువత కు నిరుద్యోగులకుఉపాధి అవకాశాలు కల్పిస్తు న్నారు అని అన్నారు. గత వైసిపీ నాయకులు దోచుకొని కబ్జాలకు పాల్పడ్డారని అంతేకాకుండా మహిళల ను గౌరవిం చకుండా వేశ్యలు అనటం అంతే కాకుండా వాళ్ళ నాయకులు రప రప అంటూ నరుకుతాం చంపుతాం అంటే తప్పు అని చెప్పకుండా ఉంటే మా నాయకుడు నారా చంద్రబాబు నాయుడు, కొణిదెల పవన్ కళ్యాణ్ కత్తికి కత్తి సమాధానం కాదు ప్రజలకు అభివృద్ధి, సంక్షేమం అందించటం మన బాధ్యత అని అనటం కూటమి ప్రభుత్వ సంస్కారం అని అ న్నారు అనంతరం గ్రామం లో ప్రజలు వద్ద నుండిపెన్షన్, తల్లికి వందనం, రెవిన్యూ సమస్యలు, రేషన్ కార్డు సమస్య లు అర్జీ స్వీకరించి అధికారులకు వెంటనే పరిష్కారం చూపించాలని ఆదేశాలు జారీ చేశారు.తుమ్మలచెరువు వి ఆర్ ఓ పై టిడిపి పార్టీ శ్రేణులు పనులు చేయటం లేదని ఆధార్ కార్డు మార్చుకోవాలని చిన్నపాటి పనులు కూడా చేయటం లేదని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి కి చెప్పగా వి ఆర్ ఓ పై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. చెన్నారెడ్డి పల్లి గ్రామం లో ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడిన తిమోతిని ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి పరామర్శించారు.రెండు రోజుల క్రితం బెంగుళూరు లో మృతిచెందిన చీకటి కాశీ నారాయణ కు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకట రెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు వక్కలగడ్డ మల్లిఖార్జున, మాజీ జడ్పిటిసి రావి బాషాపతి రెడ్డి, తర్లుపాడు టిడిపి మండల అధ్యక్షులు ఉడుముల చిన్నపరెడ్డి, తర్లుపాడు మండల సీనియర్ నాయకులు కంచర్ల కాశయ్య,వాణిజ్య విభాగంకార్యదర్శి పి గోపినాథ్, మాజీ ఎంపీపీ పులివేముల యేసు దాసు, తహసీల్దార్ కే కె కిషోర్ కుమార్, ఎంపీడీఓ చక్రపాణి ప్రసాద్, ఈపిఓఆర్డీ టి సుకుమార్ టిడిపి మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నీ వర్గాల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

మొదటి పేజి తరువాయి ...

హామీలను అన్నింటిని ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, కూటమి పాలనలో ప్రతీ ఇంటా సంతోషంగా ఉన్నారన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ప్రతీ విద్యార్థికి నగదును వారి తల్లుల ఖాతాల్లో జమ చేయటం జరిగిందన్నారు.గ్రామా ల్లోని మహిళలు, అవ్వ, తాతలతో మాట్లాడి ప్రభుత్వ పని తీరు పై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. గ్రా మాల్లోని సమస్యలన్నింటిని పరిష్కారం చేస్తామన్నారు. గత వైసీపీ పాలకులు చేసిన అరాచక పాలనలో రాష్ట్రం అభివృ ద్ధి కుంటుపడిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి గ్రామాల్లో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా పాలన సాగిస్తుందన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

మొదటి పేజి తరువాయి ...

స్వాధీనం చేసుకొని పట్టుబడ్డ రేషన్ బియ్యాన్ని దొనకొండ కు తరలించి అక్రమంగా రేషన్ బియ్యం నిలువ ఉంచిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు అధికారులు తెలిపారు.

## నగర పంచాయితీ లో మ్రోగిన సమ్మె సైరన్







– తమ డిమాండ్స్ నెరవేరేంతవరకు విధులకు హాజరుకాబోమని ప్రకటించిన కార్మిక సంఘాలు

అగ్నిన్యూస్,పొదిలి(జూలై16): పొదిలి నగర పంచాయితీ కార్మికులు గురువారం విధులకు హాజరుకామని నగర కమీషనర్ కెవిఎల్ఎన్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు .రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మెలో భాగంగా తాము విధులకు గైర్హాజరు అవుతున్నట్లు కార్మికులు తెలిపారు.ప్రధాన సమస్యలు పనిభారం తగ్గించడం, పట్టణ పరిధి పెరిగిన పారిశుద్య కార్మికుల సంఖ్య పెంచక పోవడం,ఆప్టస్ నుంచి కార్మికులకు రావలసిన నగదు రాకపోవడం, నగర పంచాయితీ లో పనిచేస్తున్న ఎస్సి,ఎస్టి కుటుంభాలకు ఉచిత విద్యుత్ కు అనర్హులుగా ప్రకటించడం,తల్లికి వందనం, ప్రభుత్వ సంక్షేమా పథకాలు అందక పోవడం వంటి వాటిపై రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేయనున్నట్లు ఎఐటియుసి నాయకులు ఎం.రమేష్ తెలిపారు.ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి తమ న్యాయ డిమాండ్లను పరిష్కరించాలని వారు విజ్ఞప్తి చేసారు.

## చెల్లని చెక్కు కేసులో నిందితుడికి ఒక్క సంవత్సరం జైలు శిక్ష




అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై16): గిద్దలూరు కోర్టు చెల్లని చెక్కు కేసులో నిందితుడికి బుధవారం ఒక్క సంవత్సరం జైలు శిక్ష విధించింది. కంభం మండలం రావిపాడు గ్రామానికి చెందిన దాసరి బాల సుబ్బయ్య వద్ద కనిగిరి నియోజకవర్గం హెచ్ఎం పాడుకు చెందిన రాచూరి రంగారావు అనే వ్యక్తి 2016లో వ్యక్తిగత అవసరాల కోసం 10 లక్షలు అప్పుగా తీసుకున్నారు. అప్పు చెల్లించే క్రమంలో రంగారావు, బాల వెంకట సుబ్బయ్యకు చెల్లని చెక్కు ఇచ్చాడు. బాధితుడు కోర్టును ఆశ్రయించగా విచారణ అనంతరం న్యాయమూర్తి భరత్ చంద్ర నిందితుడికి ఒక్క సంవత్సరం జైలుశిక్ష విధించడంతో పాటు బాధితుడికి రూ.10లక్షలు చెల్లించాలని ఆదేశించింది

## ఖరీఫ్ పంట బీమాను రైతులే చెల్లించు కోవాలి




– ఏడీఏ బాలాజీ నాయక్

అగ్నిన్యూస్,పొదిలి(జులై16) ఖరీఫ్ సీజన్ లో సాగు చేసే పంటలకు రైతు వాటా భీమా ప్రీమియంను రైతులు చెల్లించకోవాలని దర్శి ఏ డి ఏ కే బాలాజీ నాయక్ అన్నారు. ఆయన బుధవారం మాదాల వారి పాలెం, ఓబులక్కపల్లి గ్రామాలలో నిర్వహించిన పొలం పిలుస్తుంది కార్యక్రమానికి హాజరై మాట్లాడారు.రైతులు ఖరీఫ్ సీజన్ లో సాగు చేసే పంటలకు జులై 31వ తేదీ లోపు బీమా చెల్లించాలని వరి పంటకు ఆగస్టు 15వ తేదీ ఆఖరి తేదీగా ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. బీమా ప్రీమియం మీ సేవ కేంద్రాల వద్ద సి ఎస్ ఈ సెంటర్ల వద్ద చెల్లించుకోవచ్చును అన్నారు. మండల వ్యవసాయ శాఖ అధికారి దేవిరెడ్డి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ కౌలు రైతులందరూ కౌలు కార్డులు పొందాలని వాటి ద్వారా ప్రభుత్వ పథకాలు సబ్సిడీపై విత్తనాలు ఎరువులు పంట అమ్మకాలు వంటి ఉపయోగాలు ఉన్నాయని కౌలు రైతులందరూ కౌలు కార్డులు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో రైతులను మోసగిస్తే ఉపేక్షించేది లేదు



– సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీనివాసరావు

అగ్నిన్యూస్,మార్కాపురం(జులై16): నకిలీ విత్తనాలతో రైతులను మోసగిస్తే ఉపేక్షించేది లేదనీ వ్యవసాయ శాఖ అధికారులు ఎరువులు పురుగుమందుల దుకాణదారులను హెచ్చరించారు.బుధవారం మండలంలోని గాయత్రి ట్రేడర్స్, ఓం సాయి ట్రేడర్స్, భాగ్యలక్ష్మి ఆగ్రో ఏజెన్సీస్ ఎరువులు, పురుగుమందులు, విత్తనాల షాపులను రాష్ట్రస్థాయి బృందము సహాయ వ్యవసాయ సంచాలకులు టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో దుకాణాలు గోదాముల్లో నిలువలు, స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్స్ పరిశీలించారు.సరైన పీసీలు లేనందున శ్రీ గాయత్రి ట్రేడర్స్ లో 7,66,000, ఓం సాయి ట్రేడర్స్ లో 3,12,239, శ్రీ భాగ్యలక్ష్మి ఆగ్రో ఏజెన్సీస్ లో6,78,718 నగదు కలిగిన విత్తనాలను సీజ్ చేయడం జరిగింది.మొత్తం మూడు షాపుల్లో 17,56,957 విలువ గల విత్తనాలను సీజ్ చేయడం జరిగింది.ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు మాత్రమేఎరువులు, విత్తనాలు పురుగు మందులను రైతులకు విక్రయించాలని దుకాణ యాజమానులకు సూచించారు. విక్రయించినటువంటి మందులు, విత్తనాలకు తప్పనిసరిగా రసీదులను ఇవ్వాలన్నారు. దుకాణాల్లో ధరల పట్టిక ఏర్పాటు చేయాలని తెలిపారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకోబడును అని సూచించారు. విత్తనాలు కొన్నటువంటి రైతులకు ఇచ్చేటువంటి రసీదులో దుకాణ యజమాని సంతకం, రైతు సంతకం తప్పనిసరిగా ఉండే విధంగా చూసుకోవాలని చెప్పారు. ఈ దాడులలో విజిలెన్స్ సీఐ షేక్ సుభాని, మార్కాపురం సహాయ వ్యవసాయ సంచాలకులు డి. బాలాజీ నాయక్, మార్కాపురం మండల వ్యవసాయ అధికారిని బుజ్జి భాయ్ పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## గంజివారిపల్లి, వెంకటాద్రిపాలెంలో పొలం పిలుస్తుంది



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై16): మండలంలోని గంజివారిపల్లి, వెంకటాద్రి పాలెం గ్రామాలలోని గ్రామ రైతు సేవ కేంద్రం నందు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఉన్న రైతు సోదరులతో కలిసి సాగు చేస్తున్న పత్తి, మొక్కజొన్న ,అరటి పంటలను క్షేత్రస్థాయిలో సందర్శించి, అనంతరం రైతు సేవ కేంద్రం వద్ద గ్రామసభ నిర్వహించటం జరిగినది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సహాయ వ్యవసాయ సంచాలకులు ఈ. వెంకటరమణ మాట్లాడుతూ ఈ పంట నమోదు నందు పంట సాగు చేస్తున్న ప్రతి ఒక్క రైతు తప్పక నమోదు చేయించుకోవాలని ఈ పంట ప్రభుత్వ పథకాలు పొందడానికి కంది,మొక్కజొన్న, పత్తి పంటలలో యాజమాన్య పద్ధతులు, పురుగుమందుల పిచికారి సమయంలో మాస్క్, గ్లౌజులు, యాప్రాన్ మొదలగు ముఖ్యమైన జాగ్రత్తల గురించి తెలియజేశారు. అలాగే ఖరీఫ్ 2025 క్రాప్ ఇన్సూరెన్స్ విధి విధానాలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.నీరజ, ఏ ఈ ఓ డి. ధనేశ్వర్ నాయక్,ఆర్ ఎస్ కే సిబ్బంది మీరావలి, వెంకటేశ్వర్ నాయక్, రెడ్డి నాయక్, శ్రీలక్ష్మి, రైతులు పాల్గొన్నారు .

## వాహనాలను తనిఖీ చేసిన ఎస్ఐ శివ నాంచారయ్య



అగ్నిన్యూస్,గిద్దలూరు(జులై16): గిద్దలూరు పట్టణంలోనీ కుమ్మరాం కట్ట ప్రాంతంలో ఎస్సై శివ నాంచారయ్య వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా అధిక లోడుతో వెళ్తున్న వాహనాలు, మద్యం సేవించి ద్విచక్ర వాహనదారులకు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించి జరిమానాలు విధించారు.

## విద్యార్థులకు పోక్సో చట్టాలపై అవగాహనా కల్పించాలి




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూలై16):పిల్లలను లైంగిక నేరాలు, సైబర్ మోసాల నుండి రక్షించేందుకు ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులకు ఈ విషయాలపై స్పష్టమైన సవ రాచారం ఇవ్వాలని మండల విద్యాశాఖాధికారి పి.ఆంజనేయులు కోరారు. పట్టణంలోని ఎంఆర్సి నందు బుధ వారం నిర్వహించిన ప్రధానోపాధ్యాయుల అవగాహన సదస్సుకు ఆయన అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా యం ఈ ఓ ఆంజనేయులు మాట్లాడుతూ పిల్లలను లైంగిక వేధింపుల నుండి రక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఫోక్సో చట్టం అమలులో ఉంది. ప్రతి పాఠశాలలో దీనిపై ఉపాధ్యాయులు అవగాహన కల్పించాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థులకు ఈ విషయాలపై విద్య అందించాలంటూ సూచించారు. అలాగే నేటి కాలంలో కంప్యూటర్, మొబైల్ వాడకంలో పెరిగిన సైబర్ మోసాలపై జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. ఎస్సై చౌడయ్య మాట్లాడుతూ ఫోక్సో చట్టం అనేది పిల్లలను లైంగిక దాడుల నుంచి రక్షించేందుకు రూపొందించబడిన ప్రత్యేక చట్టం అన్నారు. ఇది బాలల భద్రతను కేంద్రంగా ఉంచుకుని పని చేస్తుందని అన్నారు. లైంగిక వేధింపులు, అశ్లీల చిత్రాలు, శారీరక,మానసిక దాడులన్నింటికీ ఇది శిక్షలు విధిస్తుంది. సమస్యలు ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. సైబర్ నేరగాళ్ల నుంచి కాపాడుకోవాలంటే అవగాహనే రక్షణ అవగాహన లేకపోతే ఒక్క టచ్ తో బ్యాంకు ఖాతాలు ఖాళీ అవుతాయన్నారు. ఫోన్ లను పిల్లల చేతికి ఇచ్చేటప్పుడు జాగ్రత్త వహించాలన్నారు. ఎస్‌బిఐ మేనేజర్ నాగేంద్ర మాట్లాడుతూ ఇప్పటి మోసగాళ్లు ఫోన్లకు లింకులు పంపించి ఓటీపీలు సేకరిస్తున్నారు బ్యాంకు ఉద్యోగులు ఎప్పటికీ ఓటీపీ అడగరు. ఎన్నిసార్లు హెచ్చరించినా ప్రజలు మోసపోతూనే ఉన్నారు. పిల్లలకు ఫోన్లు ఇవ్వకుండా ఉంటే చాలామంది మోసాల నుంచి తప్పించవచ్చు. తల్లిదండ్రులు ఈ విషయంపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలోయంఇఓ-2 మల్లు నాయక్, గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ పెద్ది రాజు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కంభం ఎయంసీ ఛైర్మన్ గా పూనూరు




అగ్నిన్యూస్,కంభం(జులై16): మండలం కంభం, బేస్తవారిపేట అర్ధవీడు మండలాల అగ్రికల్చర్ మార్కెటింగ్ యార్డ్ చైర్మన్ గా గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి సమక్షంలో పూనురు భూపాల్ రెడ్డి, డైరెక్టర్లు బుధవారం బాధ్యతలు చేపట్టారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో : అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# విద్యార్థులకు హిందీ స్టడీ మెటీరియల్ పంపిణీ



అగ్నిన్యూస్,కొమరోలు(జులై16): మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,అల్లీనగరంలో 10వ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థులకు అవసరమైన హిందీ స్టడీ మెటీరియల్స్ ను ఇదే పాఠశాల హిందీ ఉపాధ్యాయులు యశ్వంత్ ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షులు డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తన సొంత నిధులను ఖర్చుచేసి ఉచితంగా విద్యార్థులకు బుధవారం అందజేశారు.హిందీ ఉపాద్యాయులు పిచ్చయ్య మాట్లాడుతూ ఇటీవల డైరెక్టర్ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామ్స్ వారు విడుదల చేసిన బ్లూ ప్రింట్ ఆధారంగా స్టడీ మెటీరియల్స్ రూపొందించి విద్యార్థులకు అందజేశామన్నారు. తన వార్షిక వేతనంలో 20 శాతం డబ్బులను ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులను పోటీ పరీక్షలు వ్రాయడానికి ప్రోత్సహించడం, దానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించడం, మార్గదర్శకత్వం చేస్తున్నారు.ఈ మెటీరియల్ హిందీ విషయంలో అత్యధిక మార్కులు సాధించడానికి విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.ఈ మెటీరియల్ పొందిన విద్యార్థులు హిందీ ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు జనార్ధన రాజు, కృష్ణమూర్తి, శివరామ్ లు పాల్గొన్నారు.

# నీటి సమస్యపై కమిషనర్ నిరంతర పర్యవేక్షణ



అగ్నిన్యూస్,మార్కాపురం(జులై16): పురపాలక సంఘ పరిధిలో బిలాల్ మసీద్, బాపూజీ కాలనీ ఏరియాల్లో నీటి సమస్యతో ఉన్నారని సమాచారం తెలిసిన వెంటనే సదరు ఏరియా ప్రజలకు వాటర్ ట్యాంకుల ద్వారా మంచినీటి సరఫరా చేయడం జరిగిందని కమిషనర్ డివిఎస్ నారాయణరావు తెలిపారు. పట్టణంలో నీటి సమస్యలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుందని మునిసిపల్ కార్మికులు సమ్మె చేస్తుండడం వలన ప్రజలకు నీటి ఇబ్బంది ఉన్నట్లయితే స్థానిక సచివాలయంలో సిబ్బందికి తెలియజేసినట్లయితే పరిష్కరించడం జరుగుతుందని కమిషనర్ ప్రజలను కోరారు.



## ఫోక్సో చట్టాలపై ఉపాధ్యాయులకు అవగాహన సదస్సు



అగ్నిన్యూస్,కంభం(జులై16):జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మార్కాపురం డిఎస్పి ఆధ్వర్యంలో కంభం సీఐ, ఖమ్మం ఎస్ఐ లు మండల ఎంఈఓ కంభం మండలంలోని సుమారు 200 మంది ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు పోక్సో చట్టాల గురించి , గుడ్ టచ్ బ్యాడ్ టచ్ హెల్మెట్ ధరించడం సైబర్ క్రైమ్ ల గురించి అవగాహన కల్పించారు.

## ఈ గవర్నెన్స్ సోషల్ ప్రొటెక్షన్ స్కీమ్స్ పై అవగాహన



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జులై16): మండల కార్యాలయం నందు సమావేశ మందిరంలో ఐటీడీఏ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఎ. సురేష్ కుమార్ ఆధ్వర్యంలో స్వస్తి ఆర్గనైజేషన్ వారి అనుసంధానంతో ఈ గవర్నెన్స్ సోషల్ ప్రొటెక్షన్ స్కీమ్స్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఈ కార్యక్రమంలో స్వస్తి ఆర్గనైజేషన్ నుండి పార్ట్నర్షిప్ ఎంగేజ్మెంట్ ఎక్స్ పర్ట్ నీరుశెట్టి రాంబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు డిబిటి పద్ధతి ద్వారా అందించేటువంటి అనేక పథకాలకు స్వస్తి ఆర్గనైజేషన్ సహాయపడుతుందని దీని ద్వారా ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమ యోజన, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన, ప్రధానమంత్రి అటల్ పెన్షన్ యోజన, సుకన్య సమృద్ధి యోజన పథకాల గురించి తెలియజేశారు. వీరితోపాటు ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ కు సంబంధించి స్టేట్ హెడ్ పవన్, వారి సిబ్బంది హాజరై జీరో బ్యాలెన్స్ మీద ఎయిర్టెల్ బ్యాంకింగ్ ఎకౌంటు ఓపెన్ చేయడంతో పాటుగా పాస్ బుక్, ఏటీఎం కార్డు, ఇన్సూరెన్స్ అవకాశం కూడా ఎయిర్టెల్ కల్పిస్తుందని దీన్ని కూడా అందరూ పివిటిజీలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. చివరిగా అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ ఎ. సురేష్ కుమార్ మాట్లాడుతూ పిఓ ఆధ్వర్యంలో చెంచుల సంక్షేమం కోసం ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తామని, దీని ద్వారా చెంచులకు మేలు జరుగుతుందని తెలియజేశారు. ఈ సమావేశానికి డిప్యూటీ డిఎంహెచ్వో రవికుమార్, నేస్తం ఫౌండేషన్ అసిస్టెంట్ మేనేజర్ నేహా, స్వస్తి స్టేట్ కోఆర్డినేటర్ డా.పి. రఘువీర్, నేస్తం స్టేట్ కోఆర్డినేటర్ నెలపర్తి నాగేశ్వరరావు, యర్రగొండపాలెం మండలం ఎంపీడీవో బండారు శ్రీనివాసులు ఐటీడీఏ స్పెషల్ ఆఫీసర్ కె. నాగేశ్వరరావు, పీఎంయు ఏపీవో మధుసూదన్ , ఏ.టి.డ.బ్ల్యూ.ఓ వెంకటేశ్వర్లు, సార్డ్స్ ప్రోగ్రాం మేనేజర్ మహాలక్ష్మి, ఎస్ ఎస్ టి సంస్థ నుంచి మార్క్ మండల స్థాయి అధికారులు, చెంచు నాయకులు పాల్గొన్నారు.






# పనిచేసే కార్యకర్తల కే పదవులు..!



- మాట నిలబెట్టుకున్న... గూడూరి
- చట్లమిట్ల సొసైటీ అధ్యక్షుడిగా... వెన్న బోడి రెడ్డి



అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై16): నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు కమిట్మెంట్ ఉన్న నాయకుడు ఆయన మాటంటే మాటే. ఎర్రగొండపాలెం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ గా ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత... కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత పార్టీ కోసం ఎవరు కష్టపడుతరో వారికే పదవులు.. వైసీపీ నుంచి ఎంత తోపులు వచ్చినా వారిని పార్టీలోకి తీసుకునే ప్రసక్తే లేదు.దయచేసి వారికి ఎవరు సిఫార్సు చేయొద్దని కూటమి ప్రభుత్వం గెలిచిన అనంతరం దోర్నాల బహిరంగ సభలో కొత్త మొహాలు కనపడుతున్నాయి.పార్టీ అధికారంలో లేనప్పుడు ఎన్నో కష్టాలు పడిన మా కార్యకర్తలు ఉన్నారు. వారందరి కృషితో అధికారం వచ్చింది. ఏదైనా లబ్ది ఉంటే వారు అనుభవించాలి తప్ప కొత్తవారికి చోటే లేదని నిర్మోహటంగా తెలియజేశారు. ఇచ్చిన మాట ప్రకారం మూడు దశాబ్దాల పాటు టిడిపి కార్యకర్త స్థాయి నుంచి మండల నాయకుడుగా, జిల్లా సాంస్కృతి క అధ్యక్షుడిగా కష్టపడి పనిచేస్తున్న వెన్న బోడిరెడ్డి నే చట్ల మిట్ల సొసైటీ చైర్మన్గా నియమించి గూడూరి ఎరిక్షన్ బాబు తన నిబద్ధతను మరోసారి నిరూపించుకున్నారు.విషయానికొస్తే యుక్త వయస్సులోనే రాజకీయాల్లోకి వచ్చి, మూడు దశాబ్దాలకు పైబడి ప్రజాసేవ చేస్తున్న మల్లవరం గ్రామానికి చెందిన వెన్న బోడి రెడ్డి కే చట్లమిట్ల సొసైటీ అధ్యక్షుడిగా గూడూరి ఎరిక్షన్ బాబు నియమించారు. వెన్న బోడి రెడ్డి 2013 లో సింగల్ విండో డైరెక్టర్ గా, ప్రస్తుతం జిల్లా సాంస్కృతిక అధ్యక్షుడిగా,తెలుగుదేశం పార్టీ స్థాపించిన నాటి నుండి పార్టీ కార్యకర్తగా, నాయకుడుగా కష్టపడి పనిచేసిన ఆయనకు సొసైటీ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయం. ఈ సందర్భంగా బోడిరెడ్డి మాట్లాడుతూ 33 సంవత్సరాలు టిడిపి కార్యకర్తగా, నాయకుడిగా నా ఎదుగుదలకు అన్ని విధాలుగా తోడ్పడిన గ్రామ ప్రజలకు, ముఖ్యంగా తన పేరును సొసైటీ అధ్యక్షుడిగా సిఫార్సు చేసిన నియోజకవర్గ ఇన్చార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు రుణపడి ఉంటానని,భవిష్యత్తులో రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి గూడూరి ఎరిక్షన్ బాబు సహకారంతో మండలంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెన్న బోడి రెడ్డి తెలియజేశారు.

# దేవరాజు గట్టు వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మెట్టు నాగార్జున రెడ్డి






- యువజన అధ్యక్షుడిగా మెట్టు భాస్కర్ రెడ్డి

అగ్నిన్యూస్,పెద్దారవీడు(జులై16):మండలం దేవరాజు గట్టు పంచాయతీ లో వైసిపి పార్టీ మరింత బలోపేతానికి నూతన గ్రామ కమిటీని గ్రామస్తులు ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షుడిగా మెట్టు నాగార్జున రెడ్డిని,కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. అలాగే గ్రామ యువజన అధ్యక్షుడిగా మాజీ డీలర్ మెట్టు భాస్కర్ రెడ్డిని ఎన్నుకోవడంతో గ్రామంలో వైసీపీ పార్టీ మరింత బలోపేతానికి దోహదపడుతుందని వైసిపి నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగావారు మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి గ్రామ అధ్యక్షుడిగా, యువజన అధ్యక్షుడిగా ఎన్నుకున్న గ్రామస్తులకు, ముఖ్యంగా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా భవిష్యత్తులో గ్రామంలో వైసీపీ పార్టీ మరింత బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలిపారు.



... Enter to Learn - Leave to Serve ...

# ఆంధ్రకేసరి విద్యాకేంద్రం

## జూనియర్, డిగ్రీ & పి.జీ. కళాశాల

(విద్యాభారతి అఖిల భారతీయ శిక్షా సంస్థాన్, న్యూఢిల్లీకి అనుబంధము)

ఆర్.టి.సి. బస్టాండ్ దగ్గర, అంజయ్య రోడ్, **ఒంగోలు.** www.akvk.in

ఫోన్ : 08592-233077, 221349, సెల్: 83310 41187, 88, 89




## PRIVATE COLLEGE

**ఇంటర్మీడియట్ కోర్సులు**
M.P.C, Bi.P.C, M.E.C, C.E.C, H.E.C, M.L.T

**డిగ్రీ కోర్సులు**
B.Sc, B.Com, B.C.A, B.A

**పి.జి. కోర్సులు**
M.Sc, M.Com

ANU Distance Education

HOSTEL Facility Available

BUS Facility Available

### ఎగ్జిక్యూటివ్ కమిటి

అధ్యక్షులు : శ్రీ మండవ నాగేశ్వర రావు
ఉపాధ్యక్షులు : డా.లక్కిరెడ్డి సునీల్ కుమార్ రెడ్డి
కార్యదర్శి : శ్రీ పల్లాపు చెంచురామయ్య
సహకార్యదర్శి : డా. అబ్బరాజు అమృతవల్లీ దేవి
కోశాధికారి : శ్రీ కొండూరు రాజేష్
సభ్యులు : శ్రీ తడికమళ్ళ హరిప్రసాదరావు
శ్రీ మక్కపాటి వెంకటేశ్వరరావు
శ్రీ కాలే మస్తాన్ రావు
శ్రీ శింగోతు ఏడుకొండలు

### జనరల్ బాడీ మెంబర్లు

శ్రీ కొల్లా దశపతిరావు
శ్రీ బాలు సుబ్బారావు
శ్రీ ముప్పూరి చంద్రశేఖర్
డా. చిన్ని హిమబిందు
డా. సూర పెంచల రెడ్డి
శ్రీ కోలగట్ల వెంకటేశ్వర రెడ్డి
శ్రీ కాళంరాజు రామకృష్ణ
శ్రీ వెన్నెల శ్రీనివాసరావు
శ్రీ వరదా ఓబులేసు
శ్రీ నల్లమల్లి కోటిసూర్యనారాయణ
శ్రీ అల్లమనేని నాగేశ్వరరావు
శ్రీ నారిపెద్ది గోపాలరావు
శ్రీ గుడిపూడి సుబ్బారావు
శ్రీ బత్తిన మహేష్
డా. కొమ్మి నరసింగరావు
శ్రీ చిలమకూరి వేంకట రామకృష్ణారావు
డా. గాలి లక్ష్మీసుధారాణి
శ్రీ పరుచూరి వెంకట రంగనాథం
శ్రీ చక్కా తిరువాయి కుమార్
శ్రీ పాబోలు ఈశ్వరయ్య
శ్రీ శిఖాకొల్లి సాంబశివరావు
శ్రీ రావినూతల రామప్రసాద్ (కళాశాల ఆడిటర్)

President : Sri Mandava Nageswara Rao
Secretary & Correspondent : Sri Pallapu Chenchu Ramaiah
Treasurer : Sri Condoor Rajesh
Vice President : Dr. L. Suneel Kumar Reddy
Joint Secretary : Dr. Abbaraju Amrutha Valli Devi
Principal : Sri K. Venkateswara Reddy

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)